క్లుప్తంగా

మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల అర్బన్: పట్టణంలోని దర్బార్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మౌర్య మెడికల్స్‌ను గురువారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి ప్రారంభించారు. అందరికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మౌర్య మెడికల్స్ అధినేత కొల్లూరి మారుతి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెటీనా సెంటర్ ఏర్పాటుతో మెరుగైన సేవలు



మాట్లాడుతున్న డాక్టర్ అమృతపాణి

చీరాల: రెటీనా సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు చేయించుకునేవారని, చీరాలలోనే తక్కువ ఖర్చుతో రెటీనా చికిత్సలను అందించేందుకు అమ్మ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో అమ్మ మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాలను ఏర్పాటు చేశామని కంటి వైద్యులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణి అన్నారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెటీనా, గ్లూకోమా, కార్నియా సంబంధించిన పరీక్షలు, చికిత్సల నిమిత్తం గుంటూరు, విజయవాడ ప్రాంతాల వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రజలకు దూరాభారం కాకుండా ఉండేందుకు చీరాలలోనే పది రకాల అత్యాధునిక పరికరాలతో కంటి వైద్యానికి సంబంధించి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌ను శనివారం ఉదయం ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమానికి మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీలు నందిగం సురేష్, మోపీదేవి వెంకటరమణ, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, కోన రఘుపతి, ఎమ్మెల్సీ పోతుల సునీత, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు విజయకృష్ణన్, దినేష్‌కుమార్‌లు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని హాస్పిటల్ ఎండీ వరికూటి భరత్ కోరారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

అద్దంకి: ప్రమాదవశాత్తు పొగాకు బ్యారెన్ దగ్ధమైన ఘటన మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన యా శ్రీనివాసరావు బ్యారన్‌లో పొగాకు వేసి కాలుస్తున్నాడు. ప్రమాదవశాత్తు బ్యారన్‌లోపల పొగాకు కర్ర హీట్‌గొట్టంపై పడటంతో పొగాకు కాలి మంటల బయటకు వ్యాపించాయి. ఫైర్ అధికారులు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని యజమాని వాపోయాడు.

మురిసిన మువ్వన్నెల జెండా



చీరాల: ఆర్డీవో కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కరణం

పర్చూరు/యద్దనపూడి/కారంచేడు/చినగంజాం/మార్టూరు: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏటా జనవరి 26ను గణతంత్ర దిన వేడుకలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. గురువారం పర్చూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో గురువారం 74వ గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోదుల సేవలను గుర్తు చేసుకున్నారు. స్వీట్లు పంచి పెట్టారు. పర్చూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీవీ చౌదరి జాతీయ పతకాన్ని ఎగురువేశారు. ఎంపీడీవో కార్యాలయంలో వేడుకలను ఎంపీపీ మేకా ఆనందకుమారి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎంఈవో నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ కాలేషావలి, ఉపసర్పంచ్ గాదె సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నెహ్రూబాబు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. శారదా హైస్కూల్‌లో ముఖ్య అతిధిగా ఎన్ఆర్ఐ చల్లా రోజారావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజమ్మశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- యద్దనపూడి తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటరెడ్డి, ఎంపీడీవో కృష్ణకుమారి, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, ఎస్సై రత్నకుమారి, వైద్యాధికారి సుభాషిణి ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.
- కారంచేడు మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సుశీలాదేవి, ఎంపీడీవో కార్యాలయం వద్ద సూపరిండెంటెంట్ లక్ష్మీనారాయణ, ఎమ్మార్సీలో ఎంఈవో ఎంవీ సత్యన్నారాయణలు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, ముల్లా నూర్ అహ్మద్, దండా చౌదరిబాబులు పాల్గొన్నారు. పోలీస్టేషన్ వద్ద ఎస్సై ఎం అనిత జాతీయ జెండా ఆవిష్కరించారు.
- ఇంకొల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎస్కే నాయబ్ రసూల్, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా ఉన్నతాధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరీ గంగ భవనం వద్ద డాక్టర్ ఘంటా రాజగోపాలరావు జాతీయ జెండా ఆవిష్కరించగా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇంకొల్లు గరల్స్ హైస్కూల్, పావులూరు ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ భవనం శ్రీనివాసరెడ్డిలు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.
- చినగంజాం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డీ విజయలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ కోదండరాం, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కట్టా అనూక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు ఎస్ విజయభాస్కర్‌లు జాతీయ జెండా ఎగుర వేశారు. ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, టీ శ్రీనివాసరావులు ఎంపీడీవో కార్యాలయం, చినగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- మార్టూరులో పంచాయతీ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భుక్యా శాంతిబాయి, ఎంపీడీవో జీ నితిన్, ఇతర శాఖల అధికారులు కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. బొబ్బేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, కోలలపూడి సర్పంచ్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ, రామనగర్ కాలనీల్లో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో, విశ్రాంత ఉద్యోగుల భవనం నందు జెండా ఆవిష్కరణ చేసి రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మ అనాథ ఆశ్రమంలో శానంపూడి చిరంజీవి, ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల రెపరెపలు..

చీరాల/వేటపాలెం/చీరాల అర్బన్/చీరాల రూరల్/చీరాల టౌన్: గణతంత్ర వేడులను చీరాల నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సరోజిని జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి మార్గంలో పయనించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఐనయ్య జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ మోదడుగు రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్, అగ్నిమాపక కేంద్రం, ఆర్టీసీ, రైల్వేస్టేషన్, వార్డు సచివాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

- వేటపాలెం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ మహేశ్వరీ, ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణంలో ఎంపీడీవో శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల్లో అక్రిడిటేషన్స్ డైరక్టర్ సి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అన్న శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సంతమాగులూరు: జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో



చీరాల: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ జంజనం



యద్దనపూడిలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



అద్దంకి: న్యాయమూర్తితో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు



కొరిశపాడులో వందన సమర్పణ చేస్తున్న పోలీసులు



జే.పంగులూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో రమణమూర్తి



సెయింట్ ఆన్స్ కాలేజీలో..



ఇంకొల్లులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి

వీరుల త్యాగాలను గుర్తించుకోవాలి..

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: 74వ గణతంత్ర దిన వేడుకలు అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి బాబూనాయక్ పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగ బద్దత కలిగినరోజు అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు బుజప్ప, ప్రియదర్శిని, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు పద్మేష్, అనంతలక్ష్మీ, కౌన్సిలర్‌లు, కార్యాలయ సిబ్బంది జాతీయ జెండా ఆవిష్కరించారు. అద్దంకి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, సీహెచ్‌సీలో వైద్యాధికారి వాహిలా చౌదరి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజమోహన్ జెండా ఎగురవేశారు. సంతమాగులూరు ఎంపీడీవో సాంబశివరావు రిపబ్లిక్‌డే సందర్భంగాజాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

- కొరిశపాడు మండలంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీపీ ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ వెంకటరమణ, ఎంపీడీవో సురేష్‌బాబు మువ్వన్నెల జెండా ఎగురవేసి జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేదరమెట్ల, కొరిశపాడు పోలీసుస్టేషన్‌ల వద్ద ఎస్సైలు శివకుమార్, వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో కలసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు.
- జే.పంగులూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమణమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ పద్మావతి జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీళ, రాయిణి వెంకటసుబ్బారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, కొప్పెరపాడు ఎంపీటీసీ సభ్యుడు నూకతోటి సింధూర అజిల్ కుమార్, పంగులూరు ఎంపీటీసీ నూతలపాటి రాములు పాల్గొన్నారు.
- బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో పీ. సీతారత్నం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై సీహెచ్ బాలకృష్ణ, కళాశాలలో ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ కోనా సరళకుమారి, హెచ్‌ఎం, చెన్నుపల్లి గ్రామ సచివాలయంలో తహసీల్దార్ సీతారత్నం పతాకావిష్కరణతో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



బల్లికురవ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీవో



పర్చూరు: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ



మార్టూరు: జెండా ఆవిష్కరణలో జెడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీ



చినగంజాంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి



స్వర్ణలో జెండాలతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి



ఇంకొల్లు ఎస్టీ కాలనీలో డ్రైనేజీని పరిశీలిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

చినగంజాం: నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం ఆయన ఇంకొల్లు మండలానికి తొలిసారిగా వచ్చారు. ముందుగా మండలంలోని భీమవరం నాగులపుట్ట వద్ద ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆమంచి పర్యటన బైక్ ర్యాలీతో ప్రారంభం కాగా సినిమా హాల్ సెంటర్, బొమ్మల సెంటర్ మీదుగా సాగింది. ముందుగా వైఎస్సార్ విగ్రహం, రాజీవ్ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంకొల్లు ఎస్టీ కాలనీ, అంకమ్మ కాలనీ, స్టాలిన్ పేట, అంబేద్కర్ నగర్, స్థానికులు సమస్యలను, డ్రైనేజ్ సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొని రావడంతో ఆయన అధికారులుతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఇంకొల్లు 1,2వ వార్డు, చాకలి బజారు, శివబ్రహ్మ కాలనీలలో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకొని రాగా ఆయన అధికారులతో మాట్లాడారు. వీటితో పాటు మంచినీటి నాగులు చెరువు, మంచినీటి సాగర్ కాలువ (కాటన్ కుంట), ఇంకొల్లు సౌత్ ఎంపీపీ పాఠశాల నాడు నేడు ద్వారా నిర్మాణం అయిన భవనాన్ని ఆయన పరిశీలించారు. స్టాలిన్ పేటలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్త వల్లేరు పెద్దయ్యను పరామర్శించారు.

కార్యక్రమంలో ఎంపీపీ బండారు అనూష రాజ్‌కుమార్, ఇంకొల్లు సర్పంచ్ యేజర్ల ప్రసన్న సైమన్, మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, డాక్టర్ ఉమ్రాన్, జక్కిరెడ్డి సుబ్బాయమ్మ, వీరారెడ్డి, తోకల కృష్ణమోహన్, బండ్ల వెంకట సుబ్బారావు, ధనంజయరాజు, రావి పేరయ్య, తూమాటి చలమయ్య, వందనం, గ్రెగోరి,కొణికి సర్పంచ్ గుది ఆదెయ్య, శ్రీనివాసరావు, సయ్యద్ లతీఫ్, బండిసాంబయ్య,మాజీ సర్పంచ్ గుది రాఘవేంద్రరావు, పెళ్లూరి ప్రసన్న, బండి గోపి, భీమవరం గ్రామ సర్పంచ్ స్వామి, ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాం,ఉప్పలపాటి అనిల్,అడపా సుధాకర్, మద్దినేని హనుమంతరావు, పాటిబండ్ల గోపాల స్వామి, వందనం, మంగారావు, ప్రసాద్ బాబు, మాజీ ఎంపీపీ బోడా శ్యాం సుందర్, నీరుకట్టు వాసుబాబు, పీఏసీఎస్ చైర్మన్ గాదె సుబ్బారెడ్డి, యెరిచర్ల సైమన్‌బాబు, పావులూరి సురేష్ , కోఆప్షన్ సభ్యుడు షేక్ సుబాని, పాదిలి రాఘవ, గడ్డం మస్తాన్‌వలి, బిల్లాలి డేవిడ్ , చిగురుపాటి శ్రీను, పోకూరి మోహనరావు, షంషిద్దీన్, బాజీ, బర్కత్ వలి, గోపిచంద్, బ్రహ్మయ్య, బాబుల్లా, అయ్యప్పశెట్టి, వెంకారెడ్డి, బెల్లం సుధాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు ప్రశంస పత్రాలు



కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు అందుకున్న జే.పంగులూరు మండల ఉద్యోగులు



ప్రశంస పత్రాలు అందుకున్న ఇంకొల్లు మండల ఉద్యోగులు

యద్దనపూడి/చినగంజాం: ఉత్తమ సేవలు అందించినందుకు 74వ గణతంత్ర దిన సందర్భంగా పలు శాఖలకు చెందిన ఉద్యోగులు గురువారం జిల్లా కలెక్టర్ కే విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా బాపట్లో ప్రశంస పత్రాలు అందుకున్నారు. చినగంజాం మండలంలో వీఆర్వో సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి కే నాగేంద్రబాబు, విలేజ్ సర్వేయర్ కే నరేష్, డిజిటల్ అసిస్టెంట్ ఏ మనిష్‌కుమార్, మహిళ పోలీస్ పీ ప్రియదర్శిని, వెల్ఫేర్ అసిస్టెంట్ బీ చిన సుబ్బారెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ ఎస్ పెదపుల్లారావు, ఎనర్జీ అసిస్టెంట్ జీ నవీన్ బాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ బీ కిషోర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం ధనుంజయ్, వెటర్నరీ అసిస్టెంట్ పీ ప్రవీణ్‌కుమార్‌లు ఉన్నారు.

- యద్దనపూడి మండలంలోని యనమదల వీఆర్వో ఈ. సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ జి. గోపాల్, విలేజ్ సర్వేయర్ ఎస్‌కే. అన్వర్‌బాషా, డిజిటల్ అసిస్టెంట్ ఎమ్. నారాయణ్‌నాయక్, మహిళా పోలీస్ కె. రత్నకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ బాజీ, హెల్త్ అసిస్టెంట్ జి.రజిత, ఎనర్జీ అసిస్టెంట్ షేక్ షాహిద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్. వినయ్‌దత్త, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహబూబ్‌సుభాని, వెటర్నరీ అసిస్టెంట్ పవన్‌నాయక్‌లు ప్రశంస పత్రాలు అందుకున్నారు.
- ఇంకొల్లు మండలంలో వీఆర్వో ఎన్ శేష తల్పసాయి, పంచాయతీ కార్యదర్శి దాది సాంబశివరావు, వీలేజ్ సర్వేయర్ కే శాలిని, డిజిటల్ అసిస్టెంట్ వీ శారద, మహిళా పోలీస్ వీ రజని, వెల్ఫేర్ అసిస్టెంట్ పఠాన్ మాబాషా, హెల్త్ అసిస్టెంట్ జీ రత్నకుమారి, ఎనర్జీ అసిస్టెంట్ అద్దంకి నిరీక్షణ రాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పీ భరత్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ డీ ఫిలిప్, ఏహెచ్ఏ కే అనిల్ బాబు ఉన్నారు.

అద్దంకి నియోజకవర్గంలో..

బల్లికురవ/అద్దంకి రూరల్/జే.పంగులూరు/మేదరమెట్ల: రిపబ్లిక్ డే సందర్భంగా బల్లికురవ మండల సచివాలయాల్లో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులు ఉత్తములుగా ఉత్తమ సేవా పురస్కారాలు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. ఉప్పుమాగులూరు వీఆర్వో బీ అశోక్‌చక్రవర్తి, డిజిటల్ అసిస్టెంట్ షేక్ రఫీ కొత్తూరు సెక్రటరీ పీ.వాణి, బల్లికురవ మహిళా పోలీస్ కె. హేమలత, హెల్త్ అసిస్టెంట్ జీ. శ్రీదేవి, సర్వేయర్ ఆర్ కృష్ణనాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ సీహెచ్‌దాసు, ఏహెచ్ఏ వెన్నెల ఉన్నారు.

- ఉత్తమ ఉద్యోగులుగా అద్దంకి మున్సిపల్ కమిషనర్ రవికుమార్‌తోపాటు, సచివాలయ ఉద్యోగులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. వైవీ మోషే, కె ఆంజనేయులు, డీ. రాంబాబు, చెంచునాయుడు, పి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఉద్యోగులు యం. శ్రీనివాసరెడ్డి, పీ ఆదామ్, జీ భీష్మ, టీ. పూర్ణచంద్రరావు, కె రాజేంద్రకృష్ణలు ఉన్నారు. ఏఎస్‌వో ఆర్. అమర్‌నాథ్, ఎంఆర్ఐ జీవీఎస్ రామారావు, శంకవరప్పాడు వీఆర్‌వో బీ సుధాకరరావులు ఉన్నారు.
- జే.పంగులూరు మండలం కోటపాడు ఆర్‌ఓగా విధులు ఇస్తర్ల బుల్లయ్య, పీఆర్ ఏఈ రామకుమార్, బైటమంజులూరు ఇంజనీరింగ్ అసిస్టెట్ బి జయరామ రాజు, కోటపాడు సర్వేయర్ సీహెచ్ హరిబాబు, ఆరికట్లవారిపాలెం సెక్రటరీ బీ కృపానిధి, పంగులూరు యనర్జీ అసిస్టెట్ యు రమేష్, పంగులూరు డిజిటల్ అసిస్టెట్ కె విజయ్‌కుమార్, ముప్పవరం మహిళాపోలీస్ కె అనంతలక్ష్మి, ముప్పవరం వెల్ఫేర్ అసిస్టెట్ శ్రీసాయిచరణ్, రామకూరు హెల్త్ అసిస్టెట్ ఎం శ్రావణి, చందలూరు వీఏఏ లక్ష్మీ ప్రియా, అలవలపాడు వెటర్నరీ వైద్యులు పద్మనాభరావు వారి సేవలకు ఉత్తమ సేవా అవార్డులు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు.
- కొరిశపాడు మండలంలో తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణకు, మేదరమెట్ల పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావులకు సేవా పురస్కారాలు లభించాయి.

పద్మశ్రీ పురస్కార గ్రహీతకు అభినందనలు

అద్దంకి: పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన పట్టణ వాసి హరికథకుడు కోట సచ్చిదానంద శాస్త్రికి సృజన సాహితీ సంస్థ పక్షాన గురువారం అభినందనలు తెలిపారు. కోట సచ్చిదానంద శాస్త్రిది స్వగ్రామం అద్దంకి అని చెప్పారు. పట్టణంలోని మూరం వారి వీధిలో నివిశించేవారన్నారు. 56 ఏళ్ల క్రితం గుంటూరు వెళ్లి అక్కడే స్థిరపడ్డారని చెప్పారు. ఎక్కడికెళ్లినా ఆయన అద్దంకి గడ్డపై పుట్టిన మహనీయునిడేనన్నారు. 25000 హరికథలు చెప్పిన ఆయనకు గతంలో కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అద్దంకి గడ్డకే పద్మశ్రీ పురస్కారం దక్కినట్లు భావిస్తున్నామని సృజన సంస్థ అధ్యక్షుడు పీశ్రీరామచంద్రమూర్తి, ఎల్ శ్రీనివాసరావు, మురళీ సధాకర రావు, డీ శ్రావణ్‌కుమార్ సాహితీవేత్తలు, శాస్త్రికి అభినందనలు తెలిపారు.